# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

NOVEMBER - 2009

సంవత్సర చందా రూ. 50/-

# బైబిల్ లెక్చర్ షిప్

## Bible Lectureship, Kakinada

సమయం : 2009 డిశంబరు 1-4 వ తేదీవరకు
ఉదయం 10:00 గంటలకు,
మధ్యాహ్నం 3:00గంటలకు
సాయంత్రం 6:00 గంటలకు

స్థలము : సత్యవాణి-క్రీస్తుసంఘము
7-9-35 సాంబమూర్తి వీధి
కుళాయి చెర్వుఎదురుగా
కాకినాడ - 533 004.

ప్రసంగీకులు : క్రీస్తు సంఘములలో పేరు గాంచిన ప్రఖ్యాత అంతర్జాతీయ సువార్తికులు మరియు స్వదేశ సువార్తికులు.

వసతి, భోజనం : ఉచితం ; మొదట్లో 20/-రూ॥లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ వలెను.

మీరు కుటుంబ సమేతముగా రావచ్చును.దారిఖర్చులుఎవరికి వారే భరించవలెను. మీరువచ్చి ఆత్మీయముగా మేలు పొందండి.అందరికీ ఆహ్వానము! అందరికి స్వాగతం!!

☎ :0884-2363722

2363697

రిక్కీ గూటం &

జాషువా గూటం

డైరక్టర్

# సత్యవాక్యం

# THE WORD OF TRUTH


P.o. Box -80, Kakinada,A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 30 | నవంబరు - 2009 | సంచిక - 4


## యేసుకొరకు మన జీవితాలు మార్చుకొనుట

(Changing our lives for Jesus)

యేసుప్రభువు నందు మనం విశ్వాసము కలిగియుంటేనేగాని రక్షింపబడలేమని గతపాఠంలో తెలిసికొనియున్నాము. మానవుడు అయన యొద్దకు రాకముందు అయనను గూర్చి విని నేర్చుకొని యుండాలి. అయన నెరిగిన తరువాత అయన అజ్ఞలకు లోబడునట్లు మన విశ్వాసము ప్రోత్సహించాలి.

"మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరు నశింతురు " అని యేసుప్రభువు చెప్పారు (లూకా 13:3). మారుమనస్సు అనగా నీజీవితాన్ని హృదయాన్ని మార్చుకొని యేసు ప్రభువుకు ఇష్టమైన రీతిగా జీవించుట. ఒకని మనస్సు మార్చుకొనుటయే మారుమనస్సు. నీవు యేసుని వెంబడించి రక్షింపబడాలంటే, నీ జీవితాన్ని, నీ మనస్సును కూడ అయన చిత్తానికి అనుగుణంగా మార్చుకోవాలి. నీ

యిష్టానికి సమర్పించి నప్పుడు ఆయన నీ హృదయ రాజ గును. మన ఆత్మలను పాపమునుండి రక్షించు నిమిత్తము ఇది అత్యవసరం.

"కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడుకాడుగాని, యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవ లెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము కలిగియున్నాడు" (2 పేతురు 3:9). దేవుడు మనలను ఎంతో ప్రేమించి మనపావముల నిమిత్తమై తన కుమారుని సిలువపై బలి యిచ్చారు. యిట్టి గుర్తింపు మనలో వచ్చినప్పుడు, ఆయన ఆజ్ఞాపించిన యావత్తు చేయడానికి మనము ఆసక్తి కలిగియుండాలి, ఆయన చిత్తానికి వ్యతిరేకంగా చేయు ప్రతి సంగతిని విసర్జించాలి. అదే మారుమనస్సు. మరియు ఒకడు క్రైస్తవుడైనప్పుడు మారుమనస్సు కలిగిన జీవితాన్నే జీవిస్తూ యుండాలి.

అటు తరువాత మన పాపముల నుండి రక్షింప బడాలంటే యేసేప్రభువని ఒప్పుకొనాలి. యేసు ఎవరో మానవులు గుర్తించాలి. యెరూష లేములో పెంతెకొస్తు నాడు గుమిగూడిన ప్రజలకు యేసే ప్రభువని, రాజని ప్రకటిస్తు, "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియ మించెను. ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసికొన వలెను" అని పేతురు చెప్పాడు (అపో.కా. 2:36).

ఆ జన సమూహములో అనేకమంది యేసే వాగ్దానము చేయబడిన మెస్సీయ యని, రక్షకుడని, క్రీస్తని గుర్తించారు. వారాయన ప్రభుత్వాన్ని గుర్తించారు. ఆయనే ప్రభువని హృదయంతో అంగీకరించిన తరువాత వారి మనస్తత్వమే మారిపోయింది. "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడిగారు" (అపో.కా. 2:37).

ఈ నాడు కూడ అట్లే ఒకడు యేసుప్రభువు యొక్క ప్రభుత్వాన్ని తన జీవితంలో గుర్తించిన తరువాత అతడు కూడ పెంతెకొస్తునాటి ప్రజల వలెనే ప్రతిస్పం దించును. వారు యేసే ప్రభువని విశ్వసించారు. వారు విశ్వసించినందు వలన హృదయ ములో నొచ్చుకొన్నారు. దేవుడు కోరునట్టి విశ్వాసము మన హృద యంలోయుంటే, యేసేప్రభువని ఎప్పుడైతే నోటితో ఒప్పుకొనుచున్నామో, మనము

ఆయన దాసులమని, ఆయన మన జీవిత యజమానియని ఒప్పుకొనుచున్నాము.

మనమాయన దాసుల మైనప్పుడు ఆయన శిష్యులము కూడ సహజంగా అవుతాము. ఆయన మన ప్రభువని యితరులతో యిష్టపూర్వకంగా చెబుతాము. ఆయన నామాన్ని ఒప్పుకొంటూ జీవిస్తాము. యితరు లను ఆయనకొరకు సంపాదించ గోర్తాము. అందు వలన మనము చేసే ఒప్పుకోలు మన జీవితాల్లో రెండు విధాలుగా పనిచేస్తాది.

మొదటిగా మనము సజీవమైన ఒప్పుకోలుగా ఆయన కొరకు ఉంటాము. "మనుష్యుని యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో, పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట నన్ను ఎవడు ఎరుగననునో వానిని పరలోక మందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగనందును" అని అందుకే యేసుప్రభువు అన్నారు (మత్తయి 10 :32-33). యేసుప్రభువు కాలమునాటి కొందరు యూదులు అధికారులు ప్రభువునందు విశ్వాసము కలిగియున్నా, సమాజ మునకు భయపడి వారా యనను ఒప్పుకోలేదు (యోహాను 12 : 42 ). అయితే మనుష్యుల యెదుట మనం ఆయనను ఒప్పుకొంటే తండ్రియైన దేవుని యొద్ద ఆయన మనలను కూడ ఒప్పుకొంటారు.

అందువలన యేసేక్రీస్తని నీవు నమ్ముచున్నట్లు నీ జీవిత విధానంలో కనబడాలి. యేసే నీ జీవిత ప్రభువని నీ జీవితంలో ప్రతి బింబించాలి.

రెండవదిగా క్రియలతో బాటు నోటితోను కూడా యేసేప్రభువని ఒప్పుకోవాలి. ఒకడు యేసుప్రభువు శిష్యుడు కావాలి యని అనుకొను చున్నప్పుడు దాన్ని యితరులనుండి దాచలేడు కదా. అందువలన అతడు దాన్ని యితరులకు చెబుతాడు.

"విశ్వాససంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్య జీవమును చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేకుల సాక్షుల యెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి"యని అపో.పౌలు తిమోతిని హెచ్చరించాడు (1 తిమోతి 6:12).

యేసే ప్రభువని మనం దృఢంగా నమ్మినట్లయితే, దాన్ని యితరులకు తప్పక తెలియజేస్తాం . తప్పక తెలియజేయాలి. "యేసేప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి

కలుగునట్లు మనుష్యుడు హృదయంలో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:9,10).

మానవుడు పాప విముక్తుడు కావాలంటే, యేసు ప్రభువు నందు విశ్వాసముంచాలి, తన పాపముల విషయమై మారు మనస్సు పొందాలి, యేసే ప్రభువని మనుష్యుల యెదుట ఒప్పుకోవాలి. పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి. నీవు క్రీస్తునందలి విశ్వాసానికి లోబడ్డావా?

## విధవరాలి కానుక

(The Wodow's Mite)

మనం చేయునదంతా ప్రభువు గమనించుచున్నారు. మనం బీదలమైనను దేవునికి ప్రథమస్థానం యిస్తే అయన మనలను దీవిస్తారు. యేసుప్రభువు దేవాలయములో "కానుక పెట్టె యెదుట కూర్చుండి, జన సమూహము ఆ కానుక పెట్టెలో డబ్బులు వేయుట చూచుచుం డెను. ధనవంతులైన వారనేకులు అందులో విశేషముగా సొమ్మువేయుచుండిరి. ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసుల వేయగా అయన తన శిష్యులను పిలిచి కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరి కంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి వేసిరిగాని యీమె తన లేమిలో తనకు కలిగిన దంతయు, అనగా తన జీవనమం తయు వేసెనని చెప్పెను" (మార్కు 12:41-44).

క్రొత్త నిబంధనలో ఇచ్చుటను గూర్చిన అనేక ఉదాహరణలున్నాయి. అపొ. కార్యములు 4వ అధ్యాయములో బర్నబాను గూర్చి చదువగలము. అతడు తనభూమిని అమ్మి దానిని అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను. మాసిదోనియ వారు తమ సామర్థ్యము కంటె ఎక్కువ ఇచ్చినట్లు 2 కొరింధీ 8వ అధ్యాయములో మనకు కనబడును. అంతియొకయలోని సహోదరులు యూదయ సహో దరులకు యిచ్చినదానిని గూర్చి

అపొ.కా. 11వ అధ్యాయములో చదువగలము. క్రొత్త నిబంధనలోని ఈ ఉదాహరణలను గమనించిన తరువాత "ఇయ్య వలసినంతనేను ఇచ్చుచు న్నానా?" అని మనకు మనమే ప్రశ్నించు కోవాలి.

లోకసంబంధమైన సమృద్ధి గలవారందరికీ ఈ బీధ బిధవరాలు ఒక గొప్ప పాఠము నేర్పుచున్నది. లోభత్వము ఒకవైపు, సుఖము ఇంకోవైపు ఉండుట వలన చాలమంది క్రైస్తవులు ఇయ్యవలసినంత ఇచ్చుట లేదు. బీదలకు కూడ ఇందులో ఒక పాఠము, ఒక హెచ్చరిక యున్నది. వారికున్న స్వల్పములోనే దేవునికి చ్చుటకు వారు వెనుకంజవేస్తారు. దేవుని కాపుదలను శంకిస్తారు. ధనికులు, బీదలు ఈ సంగతిని ఆలోచిస్తే వారు ధారాళముగా ఇచ్చుటకు ముందుకు వస్తారు.

స్వల్ప విషయాలను గూర్చి యేసు అభిప్రాయము:

చిన్న విషయాల యొుక్క గొప్పతనాన్ని గూర్చి క్రీస్తు తరుచు బోధించేవారు. "ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను. పరలోక రాజ్యము ఒకడు తీసికొని తనపొల ములో విత్తిన ఆవగింజను పోలియు న్నది. అది విత్తనములన్నిటిలో చిన్నదేగాని పెరిగినప్పుడు కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశ పక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును" (మత్తయి 13:31-32). "మరియు శిష్యుడని యెవడు ఈ చిన్న వారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన పంట పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్త 10: 42).

చిన్న చిన్న నీటి బిందువులే మహా సముద్రమగును. చిన్న ఇసుక రేణువులే గొప్ప పర్వతములగును. ఒక సహోదరుడు ఇచ్చేది స్వల్పమే కావచ్చును గాని అతడు తన సామర్థ్యము కొలదీ యిస్తే అదే గొప్పదగును. స్వల్ప సంగతులను నిర్లక్ష్యము చేసినందున అలనాడెప్పుడో దేవుడు తన ప్రజలను గద్దించారు (జెకర్యా 4:10). అల్పసంగతుల విలువను యేసు ప్రభువు మనకు బోధించారు.

యేసు కూర్చుండి గమనిం చారు :

యేసు కానుకల పెట్టె యొద్ద కూర్చొని ప్రజలు కానుకలు వేయుట చూచారు. ఆ నాడు వారి కానుకలను ఆయన ఎట్లు గమనించారో ఈనాడు మన కానుకలను కూడ అంతే నిశితముగా ఆయన గమనించుచున్నారు. ఆయన ధనవంతుల సమృద్ధిని, బీదల లేమిని గమనిం చుచున్నారు. మన దగ్గరనున్న ప్రతిపైసా ఆయన ఎరుగును.

దానినెట్లు వినియోగించుచున్నామో ఆయన ఎరుగును. మనుష్యులు చేయు ప్రతి క్రియ వెనుక వారి ఉద్దేశ్యము యేమిటో కూడ ఆయన ఎరుగును.

ఆరాధనలో యేసు నీ ప్రక్కనే కూర్చొనియుంటే నీవు ఎట్టి కానుకనిస్తావు? గాని నీవేమి ఇచ్చినా ఆయన నీ ప్రక్కనే యుండి గమనించుచున్నారు. అననీయ సప్పీరాలు వచ్చి తామిచ్చిన దానిని గూర్చి అబద్ధమాడుటను అయన చూచారు. ధనవంతులైన పరిస య్యులు యేసు యొక్క మెప్పునుకోరి తమ సమృద్ధిలో నుండి యిచ్చారు. యేసు చూస్తున్నారని మరి కొంతమంది కొంచెము ఎక్కువ ఇచ్చియుండిరి. అంత జనసందడిలోను ఆయన బీదవిధవరాలిని గమనించారు. అమె రెండు కాసులు వేయుడం చూచారు. అమెకున్న దంతా అంతే.

యేసు బాహాటముగా చెప్పే సంగతి యేమంటే - త్యాగ పూరిత అర్పణే లక్ష్యపెట్టబడే అర్పణ. ఈ సందర్భములో దేవుని పరిమాణములు మానవుని పరిమాణముల మధ్యనున్న తారతమ్య మును ఆయన మనకు తెలియజేసారు. ధన సమృద్ధిలో నుండి యిచ్చినందు వలన ప్రభువు వారిని ఖండించలేదు. కానుకల పెట్టెల దగ్గర కూర్చొని అయన గమనించుచుండగా ఒక విధవరాలు యొక్క కానుక ఆయనను ఆకర్షిం చింది. నిజానికి అమె తనకున్నదంతా దేవునికి ఇచ్చేసింది. బహుశ అది అమె అఖరి భోజన ఖర్చేమో . కానుకల పెట్టెలలో అనేకులు వేసిన నాణెముల శబ్దము కంటే స్వల్పకొను గోలు శక్తి కలిగియుండి ఈ బీద విధవరాలు వేసిన రెండు కాసుల శబ్దము అయనకు వినపడింది. హృదయాలను పరీక్షించే దేవుని దృష్టిలో అమె వేసినది చాల గొప్పదే. ప్రేమతో యిచ్చిన కానుక ఎంత చిన్నదైనను దాని విలువలో చాల గొప్పదే. యేసు ఏమి చెప్పారంటే...

"ఆయన తన శిష్యులను పిలిచి కానుకల పెట్టెలో డబ్బులు వేసిన వారందరికంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెను" (మార్కు 12:43 - 44).

త్యాగపూరితమైన సమర్పణను గూర్చి యేసు ఇక్కడ గొప్పపాఠమును నేర్పించారు. తన శిష్యులతో ఈ జనం అందరిలోను ఒకామె ఎక్కువ యిచ్చిందని వారికి ఆయన చెప్పగానే శిష్యులందరు అటు యిటు కలయజూచి యుంటారు. గొప్ప ధనవంతులైన యూదులు అక్కడున్నారు,

గొప్ప గొప్ప వ్యాపారస్థులు అక్కడ యున్నారు. వారెవరు కాదు గాని ఒక బీద విధవరాలని ఆయన వారికి చెప్పగా అందరు విస్తుపోయారు!

అందరికంటె ఆమె ఎందుకు ఎక్కువ ఇచ్చెనో యేసు వారికి వివరించారు. ధనవంతులైన అనేకులు తమ ధన సమృద్ధిలో నుండి కొంత యిచ్చారు. గాని ఆమె అయితే తనకు కలిగిన దంతయు ఇచ్చెను. వారు మొత్తములో ఎక్కువే యిచ్చియుండవచ్చును గాని వారికి మిగిలింది చాల ఎక్కువే. ఈమెకైతే మిగిలింది యేమీ లేదు. కనుక ఆమె యిచ్చినది చాల ఎక్కువే!

మన ఆదాయములో 20వ వంతు లేక 25వ వంతు యిచ్చి ఎక్కువే యిస్తున్నామని మనం అనుకోవచ్చును. గాని అంతయిచ్చిన తరువాత కూడ మనకు మిగిలేది ఎక్కువే. ఈ విధవరాలు యేమీ మిగుల్చుకోకుండా అంతా ఇచ్చేసింది. వారు తమ సమృద్ధిలో నుండి, ఈమె తన లేమిలో నుండి ఇచ్చింది. ఆమె గొప్ప త్యాగం చేసింది.

యేసు ఆమెను అభినందించారు.

ప్రభువు ఈలోకంలో యున్నప్పుడు పెద్దంతమందిని అభినం దించలేదు. ఆ కొద్ది మందిలోను ఈ బీద విధవరాలున్నది. బాప్తిస్మము మిచ్చు యోహానును ఆయన ఇట్లు అభినందించారు : "స్త్రీలు కనినవారిలో బాప్తిస్మమిచ్చు యోహాను కంటె గొప్ప వాడు పుట్టలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. అయినను పరలోక రాజ్యములో అల్పుడైన వాడు అతని కంటె గొప్ప వాడని " ఆయన చెప్పెను (మత్తయి 11:11).

యేసు కనాను స్త్రీని అభినందిం చారు. "అమ్మా నీ విశ్వాసము గొప్పది. నీవు కోరి నట్లే నీకు అవునుగాక" అనెను (మత్త 15:28).

యేసు మరియను ఇట్లు అభినందించారు : "మార్తా , మార్తా నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందర పడుచు న్నావు గాని అవసరమైనది ఒక్కటే. మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్దనుండి తీసివేయబడదు" (లూకా 10:41-42).

యేసు తన యొద్దకు నతనయేలు వచ్చుట చూచి – "ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఈతని యందు ఏ కపటము లేదని" చెప్పి అతని అభినందించెను (యోహాను 1:48).

మనం చూచుచున్న బీద విధవరాలు

కూడ యేసు చే అభినందించబడెను. రేపటికి తినడానికి ఆమెకు యేమీ లేక పోయినను ఆమె హృదయం సంతోషంతో ఉప్పొంగెను. ఆమె వలె మనం సంతోషంతో యిద్దాం, ధారాళంగా యిద్దాం. ధారళముగా, ఉత్సాహముగా మనం దేవునికి ఇస్తే ఆయన మనలను వెయ్యి విధాలుగా ఆశీర్వదిస్తారు!

– V.P.బ్లేక్

## పెళ్లి పిల్లలు

**వధువు కావలెను**

| | |
|---|---|
| వరుని పుట్టిన తేది | : జూన్ 1980 |
| ఎత్తు | 8" |
| చదువు | : B.Com M.B.A. |
| ఉద్యోగం | : Shipping Catering Service |

**వరుడు కావలెను**

| | |
|---|---|
| వధువు పుట్టిన తేది | : మే 1986 |
| ఎత్తు | : 5' – 7" |
| చదువు | : MSc |

| | |
|---|---|
| వరుని పుట్టిన తేదీ | : జూన్ 1981 |
| ఎత్తు | : 6'.0" |
| చదువు | :M.A. & M.B.A. |
| ఉద్యోగం | : కాకినాడ M.B.A. కాలేజీ లెక్చరర్ |

**Contact :**
9393750047
9705684466

క్రీస్తు సంఘస్థులయితే మంచిది.

# బయోకెమిస్ట్రీలో దేవుని రుజువు
## (Evidence of God in Biochemistry )

చార్ల్స్ డార్విన్ కాలములో ఒక జీవకణము అంతా ప్రోటోప్లాజమ్ మాత్రమే అనుకొనేవారు. జీవకణమును గూర్చిన అట్టి సామాన్య భావమును బట్టి నిర్జీవ పదార్థము నుండి జీవముద్భవించెనని శాస్త్రజ్ఞులు ఊహించేవారు. తదుపరి ఆ జీవకణము సామాన్య రూపమునుండి జటిల రూపములోనికి పరిణామము చెందినదని వారు తలంచేవారు.

డార్విన్ అనుకొన్నా దానికంట జీవకణములు చాల జటిల (Complex) మైనవని శాస్త్రజ్ఞులు ఇప్పుడు ఎరుగుదురు. నిజానికి జీవకణములోని భాగములు చాలా కాంప్లెక్స్‌గా యున్నాయని గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. అంటే దానిలోని అన్ని భాగాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఒకదానితో మరొకటి కలిసి పనిచేయాలి. అప్పుడే ఆ జీవకణము పనిచేయును. గనుక అవన్నియు ఒకే సమయమందు ప్రారంభించి యుండాలి. అవి లక్షలాది సంవత్సరముల కాలములో వేర్వేరు భాగములుగ పరిణామము జెందుట అసంభవము.

బయో కెమిస్ట్రీలో (జీవ రసాయన శాస్త్రంలో ) మేటి శాస్త్రజ్ఞులు ఆ నమూనాను గూర్చి యేమి చెబుతున్నారో ఈ పాఠంలో గమనించుదాము.

**ఏకకణజీవులు (One Celled Animals):**

జీవశాస్త్ర విద్యార్థులు వాడుకలో లేని చెరువులోయున్న నీటిని పరిశీలించినప్పుడు వారు ప్రకృతి యొక్క గొప్ప ఆశ్చర్యాన్ని చూస్తారు. సూక్ష్మదర్శిని (Microscope) క్రింద వారు ఏక కణజీవులను అనేకములను చూస్తారు.

పారామాసియామ్ అనేది వాటిలో నున్న ఒక ఏక కణాంగజీవి. ఒక చెప్పు ఆకారములో యున్న సూక్ష్మ కణము ఈదుకొంటూ దాని నోటిలో నుండి ఆహారము తీసికొనును. దాని గొంతు నుండి దానిని మ్రింగును. ఆ గొంతు చివర జీర్ణాశయము లాంటిది (Food Vacuole) యుండును. తదుపరి మలాన్ని విసర్జించుటకు గాను ఒక రంధ్రముండును. కాంట్రాక్టైల్ వేక్యులో ద్వారా ఎక్కువగా యున్న

నీరు విసర్జింపబడును. పేరామాసియమ్ చుట్టూ వెంద్రుకల లాంటివి యుండును. ప్రతి కణము దాన్ని కదల్చు యంత్రము (పిశిశీ) ను కలిసియున్నది. ఒక పెద్ద న్యూక్లియస్ దాని శ్వాసక్రియను, జీర్ణశక్తిని, ప్రోటీన్ల ఉత్పత్తిని కంట్రోలు చేయును. దాని శ్వాసక్రియను, జీర్ణశక్తిని, ప్రోటీన్ల ఉత్పత్తిని కంట్రోలు చేయును. దాని పునరుత్పత్తి సమయములోనే చిన్న న్యూక్లీయస్ వాడబడును. పునరుత్పత్తిలో DNAలు ఇచ్చిపుచ్చుకొనుట జరుగును. రెండు పేరామాసియాలు ఒకదాని ప్రక్కను మరొకటి చేరుకొనినప్పుడు ఇది సంభవించును. DNA మార్చబడిన పేరామేసియం చీల్చబడి ఉత్పత్తి సంభవించును.

అమీబా అనునది మరొక ఏకకణజీవి. అది ఈదదు, పైకి తేలదు. అది ప్రవాహములోపోతూ యుండగా దాని అకారము మార్చబడుచు యుండును. అది దాని ఆహారము చుట్టు నకిలీ కాళ్లతో బంధించి జీర్ణించుకొనును. ఆహారము జీర్ణించబడిన తరవాత మిగిలిన చెత్తను వెనుక విడిచి పెట్టును. అమీబాలు సాధారణముగా చిన్న పారామాసియాలను తినును.

అమీబాలో యున్న న్యూక్లియస్ దాని జెనిటిక్ సమాచారాన్ని కలిగియుండును. ఆశ్చర్యంగా అమీబా దానికదే రెండు ముక్కలై ఉత్పత్తియగును. ప్రతి ముక్క సంపూర్ణమైన అమీబాయగును.

సూక్ష్మదర్శినిలో జీవశాస్త్ర విద్యార్థులు ఈ ఆశ్చర్యకరమైన జీవన ప్రక్రియలను ఆసక్తితో గమనింతురు. కణములు ప్రోటోప్లాజమ్ బొట్టులు మాత్రమే కాదు. అవి చాల కాంప్లెక్స్ జీవులు. అవన్నీ ఒక నమూనాకు సాక్షిగాయున్నాయి. నమూనాయున్న చోట జ్ఞానియైన నమూనా కారుడుంటాడు.

ప్రతి జీవకణము నాలుగు సంగతులు కలిగియుండును. 1) దానిచుట్టూ యుండే చర్మము 2) సమాచారము కలిగిన న్యూక్లియస్ 3) ఆహారాన్ని తిని జీర్ణించుకొనే శక్తి 4) ఉత్పత్తిశక్తి . ఈ నాలుగింటిలో ఏ ఒక్కటి లోపించినా, జీవముండదు.

మానవుని జీవకణమును శాస్త్రజ్ఞులు హైటెక్ ఇండస్ట్రీయల్ సిటీతో పోల్చుదురు. ఆకణము చుట్టూ గొప్ప భద్రత విధానము గల ఒక గోడ యుండును. అది పనికిరాని సంగతులను బయటనే యుంచి ప్రయోజనకరమైన వాటిని లోపలికి స్వీకరించును. ప్రతి

జీవకణము 24 గంటలు పనిచేయు ఒక కర్మాగారము వలె యున్నది. అందులోయున్న మోలిక్యూల్స్ ద్వారా ఒక కణము నుండి మరొక దానికి సరఫరాలు చేయబడుచ యుండును. ఈ కర్మాగారములు కోటానుకోట్ల కర్మాగారములతో సంప్రదింపులు జరుపుతుయుండును.

DNA(deoxyribinucleic Acid)

జీవకణము యొక్క ప్రతి క్రియను గూర్చిన సమాచారము DNA లో వ్రాయబడియున్నది. DNA ఒక స్ప్రూ అకారముగా యుండి కణములోని న్యూక్లియస్‌లో యుండును. వారసత్వపు మోలిక్యూల్ DNA దానిలో జీన్స్ (Genes) ఉండును. ఈ జీన్స్‌ను బట్టి మానవశరీరాకృతి, ముఖవర్చస్సు, చురుకుదనము, జ్ఞాన వివేకములు, ఆరోగ్యము, కళ్లు, వెంట్రుకలు, వెంట్రుకల రంగు, జీవనపరిమితి మొదలగునవి నిర్ధారించబడును.

శరీరములోని ప్రతికణము ప్రోటీన్లను ఎట్లు తయారు చేసి సరఫరా చేయునో ఆ వివరములు DNA లో యుండును.RNA (ribonucleic acid) మోలిక్యూల్స్ ఈ వివరములను బట్టి ప్రోటీన్లను తయారు చేయును. ఆ ప్రోటీన్లు కోట్లాది పనులను నిర్వహిస్తూ శరీరమును ఆరోగ్య వంతముగా యుంచును. కోట్ల కోట్ల కొలది ప్రోటీన్లు ప్రతి దినము మానవ శరీరములో తయారు చేయబడును. అంతా కంప్యూటర్ ప్రోగ్రామ్ వలె యున్నదని , మానవులు తయారు చేసిన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములన్నిటికన్నా అది ఎంతో మిన్నయైనదని బిల్‌గేట్స్ గారు చెప్పారు. కంప్యూటర్ కోడ్‌లో రెండే రెండు గుర్తులు (O and I) వుండగా DNA లో నాలుగు (ACG and T) గుర్తులుంటాయి.

ఒక సింగిల్ DNA మోలిక్యూల్ లో దాచబడిన సమాచారము 30 సంపుటిలలోయున్న ఎన్‌సైక్లొపిడియా బ్రిటానికా కన్నా ఎక్కువ. సామాన్య మానవ శరీరములో 100 ట్రిల్లియన్ల జీవకణములుంటాయి. ప్రతికణము DNA ను కలిగియుంటాది.

ప్రతి DNA మోలిక్యూల్ ఇంచుమించు 2 మీటర్ల పొడవుంటాది. అది జీవకణము యొక్క నూక్లియస్‌లో పేక్ చేయబడియుంటాది. మానవ శరీరములో యున్న DNA అంతా 2000,000 000 మీటర్ల పొడవుడువుంటాది.

మానవుని ప్రతిజీవకణము DNA కలిగిన న్యూక్లియస్ వుంటాది. ప్రతి DNA మోలిక్యూల్‌లో సమాచారము భద్రపరచబడి యుంటాది. ఈ DNA కణము దానికదే కలిగెననుట కున్న ఛాన్స్ ఎంత? సున్న! ఈ DNA లోనికి ఆ సమాచారము ఎట్లు వెళ్లెనో నేటికింకా ఎవరు చెప్పజాలరు. DNA లో సమాచారమున్నది. ఆ సమాచారము జ్ఞానానికి సూచనగా యున్నది. DNA ఒక జ్ఞాని యొక్క నిదర్శన నమూనాయే, బైబిలు ఆయనను దేవుడని పిలుచుచున్నది.

**సూక్ష్మయంత్రములు** (Microscopic Motors):

నీవొక పాతగనిలో యున్న యంత్రాన్ని పరిశీలించుచు యున్నప్పుడు ఆ యంత్రములో ఒక భాగాన్ని నీవు కనుగొన్నావనుకొందము. దానిలో ఒక చిన్ని మోటారును నీవు కనుగొంటావు. ఆ మోటారు ప్రకృతి వలన దానికదే అక్కడయున్నదను కొందువా? లేదా ఎవరో ఒకరు దాన్ని చేసి దానిలో అమర్చియుందురను కొంటావా ?

శాస్త్రజ్ఞులు మోటర్లను కలిగియున్న రెండు సూక్ష్మ జీవ కణాలను కనుగొన్నారు. ద్రావకములలో కణములు చలించుటకు గాను ఈ మోటార్లు వినియోగించబడును. ఒక కణమునకు తోక యొకటియుండి, అది అటు యిటు ఊగుచు యుండును.

యుగ్లీన (euglena ) అను ఏక కణ జీవికి పొడవాటి సన్నటి తోక యొకటి యుండును . దానిని ఫ్లెజెల్లం అందురు. ఆ తోకను వెనకకు ముందుకు ఆడించుటచే యుగ్లీన నీటిలో చలించగలుగును.

ఈ మోటార్లు తమంతటతామే పరిణామము వలన కలిగెనని డార్విన్ చెప్పిన దానిని నమ్మవచ్చునా? అవి అట్లు కలిగెనా ? ఈ జీవకణములు మనం చెప్పజాలనంత జటిలమైనవి. వాటికి అనేక భాగాలున్నాయి. ఆ భాగములన్నీ ఒక దానిపై నొకటి ఆధారపడియున్నాయి. వాటిలో ఏ ఒక్కదాని తీసేసినా మిగతా భాగాలన్నీ పనిచేయుట మానివేస్తాయి. అంటే ఆది నుండి అన్నీ భాగాలు కలిసి పనిచేయుచున్నవన్నమాట ! అవన్నీ ఒకే సమయమందు ఉద్భవించాయి.

ఒక ఎలుకల బోనును పరిశీలిస్తే దానికొక ద్వారము, స్ప్రింగ్, మూత వగయిరాలుంటాయి. అవన్నీ జటిలమే గాని అన్నీ కలిసిపనిచేస్తేనే ఎలుక అందులో పట్టుబడతాది. మానవ జీవకణములో యున్న మోటర్ల విషయం కూడయిది సత్యము. ఎలుక బోను కంటే ఆ కణములో యున్న మోటార్లు

మరింత జటిలము. ఎలుకలు బోనును జ్ఞానము గలవాడొకడు నిర్మించాడు . జీవకణం విషయములో కూడా అంతే.

ముగింపు :

నిర్జీవమైన కెమికల్స్ తమంతట తామే జీవము గల (Complex) సంగతులుగా మార్పు జెందెననుట హాస్యాస్పదం. మార్పు జెందని జటిలమైన మోటిక్యూలార్ యంత్రములు, సిలియా, ఫ్లెజెల్లా, సమాచార DNA బేంకులు మొదలైనవన్నీ జ్ఞానియైన నిర్మాణికుని సూచించున్నవి. బైబిలు ఆయనను దేవుడని పిలుచుచున్నది.

"మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీచిత్తమును బట్టి అవి యుండెను, దానిని బట్టియే సృష్టింపబడెను. గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవు" (ప్రక 4:11).

"పరమాకాశములారా, ఆకాశము పైనున్న జలములారా ఆయనను స్తుంతిచుడి. యెహా హీ అజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను. అవి యెహా హీ నామమును సుత్తించును గాక. ఆయన వాటిని నిత్య స్థాయువులుగా స్థిరపరచి యున్నాడు. ఆయన వాటికి కట్టడ నియమించెను. ఏదియు దాని నతిక్రమింపదు" (కీర్తన 148 :4-6).

సమస్తాన్ని సృజించిన వాడు దేవుడు . నీవాయన యందు విశ్వాసముంచుచున్నావా? ఆయన నీయందు విశ్వాసముంచారు!

## మూడు చెట్టుల ఉపమానము
(Parable of three Trees)

అడవిలో యున్న మూడు చెట్లు తమ కలలను ఒకదానితో నొకటి పంచుకొన్నాయి. "ఒకదినమందు నేను పెద్ద ఆభరణముల పెట్టిగా తయారవ్వాలనుకొనుచున్నాను. అప్పుడు ప్రశస్తమైన బంగారము, వెండి, వెలగల వజ్రములు, వైఢూర్యములు నాలో దాచి పెట్టబడి యుండును. నాపై అందమైన చిత్రములు చెక్క బడి యుంటే

అందరూ నా అందాన్ని చూచి ముగ్ధులవుతారు " అని మొదటి చెట్టు అన్నది.

రెండవ చెట్టు ఇట్లన్నది: "నేనొక భారీ నౌకగా తయారవ్వాలను కొనుచున్నాను, రాజులను, రాణీలను సముద్రముల మీద, నదుల మీద నేను కొనిపోవుదును. నేను ప్రపంచ నలుమూలలా పయనింతును. నాకున్న బలాన్ని బట్టి ప్రతివారు నాలో భద్రత కలిగియుందురు".

మూడవ చెట్టు ఇట్లు చెప్పింది : ఈ అడవిలో నేను అన్నిటికంటే పొడవుగా, తిన్నగా పెరగాలను కొనుచున్నాను. కొండశిఖరముపై నన్ను చూచిన వారందరు నేను ఆకాశము నంటుట వలన ప్రజలు పైకిచూచి పరలోకాన్ని గూర్చి ఆలోచిస్తారు. దానికి దగ్గరగా నేను ఎదిగినట్లు భావిస్తారు. కాలంలో యున్న చెట్లన్నిటి కంటే నేనే గొప్ప దానినవుతాను. ప్రజలు నన్ను ఎల్లప్పుడు జ్ఞాపకం చేసికొంటారు"

అవి అలాగ అనేక సంవత్స రములు కలలు కనిన తరువాత వాటిని నరుకుటకు ఒక వ్యాపారి వచ్చాడు. మొదటి చెట్టును అతడు నరుకుచు, "యిది చాల అందమైన వృక్షము. దీనికలపను ఒక వడ్రంగి వానికి అమ్మి వేస్తానను" కొన్నాడు, ఆ చెట్టు చాల సంతోషించింది. ఏలయనగా వడ్ల వాడు దానిని అందమైన అభరణముల పెట్టెగా తయారు చేస్తాడు.

రెండవ చెట్టును నరుకుతు ఆ వ్యాపారి, "యిది చాల దృఢమైన వృక్షము . దానిని ఓడల రేవువారికి అమ్మివేస్తానను కొన్నాడు." అందు వలన ఆ చెట్టు సంతోషించింది. ఏలయనగా అది ఒక నౌకగా తయారు కాబోవుచున్నది.

అతడు మూడవ చెట్టు దగ్గరకురాగా, ఆ చెట్టు చాల భయపడింది. అది నరికి వేయబడితే దాని కలలు ఎన్నడు నెరవేరవు! ఆ వ్యాపారి దానిని నరుకుచుండగా మూడవ చెట్టు చాల ఏడ్చింది. అలాగుండగా.......

మొదటి చెట్టు వడ్లవాని దుకాణమునకు రాగా అతడు పశువులు మేత మేయు తొట్టిగా దానిని తయారు చేసాడు! గాని అది కలలు కని ప్రార్థించినది అందు కొరకుకాదు.

రెండవ చెట్టు ఒక పల్లె వాని నావగా తయారు చేయబడింది, గొప్ప నౌకగా తయారై, రాజులను, రాణీలను తనపై తీసుకు వెళ్లుదుననే కలలు కన్నీరైపోయాయి.

మూడవచెట్టు ముక్కలు గా

కోయబడి, చీకటి కొట్టులో పడవేయబడింది.

సంవత్సరాలు దొర్లిపోయాయి, ఆచెట్లు తమ కలలు మరచి పోయాయి. గాని ఒకదిన మందు ఒక పురుషుడు ఒక స్త్రీ ఓపశుల పాకలోకి వచ్చారు. ఆమె ఒక శిశువును కని ఆశిశువును పొత్తిగుడ్డలతో చుట్టి ఆ పశువుల మేత మేయు తొట్టిలో పరుండ బెట్టినది, ఆ మనుష్యుడైతే తానే ఒక వడ్లవాడు గనుక ఆ శిశువుకు చక్కటి ఊయాల చేసి యుంటే బావుండు నను కొన్నాడు. గాని ప్రస్తుతానికి ఆ పశుల తొట్టెచాలనుకొన్నాడు. ఈ విశ్వమంతటికి పైగా యున్న ప్రశస్తమైన వ్యక్తిని తాను మోయుదునని ఆ మొదటి చెట్టు ఎన్నడు తలంచనే లేదు!

మరికొన్ని సంవత్సరాల తరువాత కొందరు పల్లెవాని నావలో ఎక్కారు. అందులో ఒకాయన అలసి నావలోనే నిద్రపోయాడు. సముద్రము మీద ప్రయాణంచేయుచుండగా వారిని కాపాడగలిగినంత ధృఢమైన దానను కానని ఆ రెండో చెట్టు తలంచింది, ప్రయాణికులు నిద్రపోవుచున్న అయనను లేపారు. ఆయన లేచి "నిశ్శబ్ధముగా యుండుమని" అరిచాడు. వెంటనే తుఫాను నిమ్మళమ య్యింది ! నేను రారాజును తీసికొని వెళ్లచున్నానని ఆ రెండవ చెట్టు అప్పుడు తెలికొన్నది !

మూడవ చెట్టు దగ్గరకు చివరగా కొందరు వచ్చారు. వారు దానిని ఒక మనుష్యుని వీపుపైకి ఎక్కించి అతనిచే మోయించారు. ప్రజలు దానిని చూచి వెక్కిరించారు అరిచారు. చివరిగా వారా మనుష్యుని పట్టుకొని ఆ చెట్టుకు అతనిని మేకులతో దిగగొట్టి, కొండశిఖరముపై త్రవ్విన గోతిలో దానిని నిలబెట్టారు. అతడు దానిపై చనిపోయాడు, నాటినుండి ఆదివారం రాగానే ప్రజలు దానిని జ్ఞాపకం చేసికొంటారు. ఏలయనగా యేసు దానిపై సిలువ వేయబడ్డారు ! "మీరు మ్రానున వ్రేలాడ వేసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతినిగాను రక్షకునిగాను తన దక్షిణబలము చేత హెచ్చించి యున్నాడు" (అపొ.కా. 30 -31).

# అప్పుడుతడు మృతి బొందెను
## (And He Died)

ఒక మనుష్యుడు ఆత్మీయ విషయాల్లో చాల అనాసక్తి కలిగి ఎప్పుడోగాని ఆరాధనకు వెళ్లేవాడు కాదు. ఒక నాడు అతని కోడలి యొక్క ప్రోత్సాహమువలన ఆరాధనకు వెళ్లుట కిష్టపడ్డాడు. గాని ఆరోజు బోధకుడు ఆదికాండము 5:8-20 వచనములను చదివి వినిపించగా ఆమె చాల నిరుత్సాహ పడింది. ఆ సమయంలో అక్కడ వ్రాయబడిన వంశావళిని చదివి వినిపించడం ఏమంతబాగో లేదను కొన్నది. అది అతని మామగారిపై ఏవిధమైన ప్రభావము చూపదు, ఆయనలో మార్పు రాదని అనుకొన్నది.

యింటికి తిరిగి నడుచుకొని వస్తూ వారిద్దరు మౌనముగా యుండి పోయారు, గాని ఆమనుష్యుడు మాత్రం ఆలోచనలో పడ్డాడు. అతని ప్రతి అడుగులోను "అతడు మృతిబొందెను" అను మాటలతనికి వినిపించడం మొదలు పెట్టాయి. ఆరాత్రి, మరుసటిరోజుకూడ "అతడు మృతి బొందెను" అనుమాటలను గూర్చి అతడు ఆలోచించాడు. చివరకు అతడు బైబిలును తెరచి ఆదికాండము 5వ అధ్యాయమునంతా చదివేసాడు. మెతూషెలను గూర్చి కూడ అతడు మృతిబొందెనని అక్కడ చెప్పబడింది.

ఈసంగతి అతనిని ఆలోచనలో పడవేసింది. ఇంతకు మునుపెన్నడు అతడట్లు ఆలోచించనే లేదు. యోహాను 11:26లో "బ్రదికి నాయందు విశ్వాస ముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు, ఈ మాట నమ్ముచున్నావా ? " యను మాటలను అతడు చదివాడు.

చివరిగా అతడు కూడ పాపముల విషయమై, ఈలోకము విషయమై మృతి బొందాడు, బాప్తిస్మము పొందాడు. "మనము దేవుని సంబంధుల మనియు లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము" (1 యోహాను 5:19). "యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు. యెహోవా వానికి ఆశ్రయముగా నుండును" (యిర్మి 17: 7).

- బ్రూస్ బక్లీ

# మార్పుజెందుటలో పరిశుద్ధాత్ముడు వాక్యమును వినియోగించు విధానము

(The Holy Sprit's use of the Word in Conversion )

వడ్లవాడొక చెట్టును నరుకును. అతడొక గొడ్డలి వినియోగించి చెట్టును నరుకును. అదేరీతిగా పరిశుద్ధాత్ముడు మానవుని తనపాపములను గూర్చి మార్పుజెందులాగున చేయునని చెప్పుకొన వచ్చును. ఆయన వినియోగించు సాధనము బైబిలు.

**వాక్యము వలన జనింపజేయబడుట**

నీకొదేముతో యేసు ఇట్లనెను: "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నిశ్చయము గానీతో చెప్పుచున్నాను.... ఒకడు నీటిమూలమును, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది" (యోహాను 3:3-8). పేతురు యాకోబు కూడ ఆ జన్మ ఎట్లు సంభవించునో మనకు తెలియజేయుచున్నారు. క్రైస్తవులు అక్షయమగు బీజము వలన అనగా దేవుని వాక్యము వలన జనింపజేయబడిరని పేతురు చెప్పుచున్నాడు (1 పేతురు 1:23). కొరింధులోని క్రైస్తవులు సువార్త ద్వారా జనింపజేయబడిరి (1కొరింథీ 4:15). " ఆయన తాను సృజించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" అని యాకోబు చెప్పుచున్నాడు (యాకో 1:18). గనుక మనష్యుల హృదయములను మార్చుటకు పరిశుద్ధాత్ముడు దేవుని వాక్యమును వినియోగించుననుట విదితమే.

**వాక్యము ద్వారా జీవము**

క్రైస్తవుడు కాక ముందు మానవుడు పాపములలో యుండి మృతి జెందినవాడు. "మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చిన వారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడి బ్రదికించెను" (ఎఫెసీ

2:1). ఈ మృత స్థితి నుండి బయటకు రావాలంటే దేవునిచే బ్రదికించబడాలి. అది పరిశుద్ధాత్మని పని. "అక్షరము చంపునుగాని ఆత్మజీవమునిచ్చునని " పౌలు వ్రాసాడు (2 కొరింథీ 3:6).

ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మదేవుడు మనలను సజీవులుగా చేయడానికి వాక్యమును వినియోగించును. "నీవాక్యము నన్ను బ్రదికించియున్నది, నాబాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది." "ఆత్మయే జీవింపజేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి" (యోహాను 6:63; కీర్తన 119:50).

వాక్యఖడ్గముచే హృదయములు నరకబడును

క్రైస్తవులు దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనాలని పౌలు బోధించాడు. "మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి" (ఎఫెసీ 6:17). "ఎందుకనగా దేవునివాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గలఎటు వంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది (హెబ్రీ 4:12).

పెంతెకోస్తుదినమందు పేతురు అదే ఖడ్గమును వినియోగించాడు. అతడు యోవేలు 2:28-32; కీర్తన 68 :8-11; కీర్తన110:1 వాక్యములను ఎత్తించూపించాడు.. యేసును దేవుడు మరణమున కప్పగించి తిరిగి లేపుటకు సంకల్పించెనని చెప్పుటకతడా వాక్యములను వినియోగించాడు. "మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని" అతడాదినమందు యూదులను హెచ్చరించెను (అపొ.కా. 2:36).

ఈసత్యమును వినగానే అతని వాక్యమును వినినవారు హృదయములో పొడవబడిరి. "వారు హృదయములో నొచ్చుకొని, సహోదరులారా మేమేమి చేతుమని పేతురును, మిగిలిన అపొస్తలులను అడిగిరి''. ఇంకొక మాటలో రక్షణపొందుటకు మేమేమి చేయాలని వారడిగారు. వారు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము వారిలో ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము

పొందవలెనని పేతురు వారికి చెప్పెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మముపొందిరి (అపొ.కా. 2:37-41).

**సమరయులు మార్పుజెందుట :**

స్తెఫను మరణించిన తరువాత యెరూషలేములోని సంఘము ఘోరముగా హింసింపబడెను. "అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశముల యందు చెదరిపోయిరి" (అపొ.కా. 8:1). "కాబట్టి చెదరి పోయినవారు సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి" (8:4).

ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. అతడు చెప్పిన దానిని ప్రజలు వినిరి. అతడు చేసిన అద్భుతములను బట్టి వారతని వాక్యము యదార్ధమని ధృవపరచుకొనిరి. "ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొ.కా. 8: 1-12).

**లూదియ మార్పు జెందిన విధానము :**

లూదియ భక్తిగల యొకస్త్రీ. ఆమె ప్రతి సబ్బాతుదినమందునది ఒడ్డున జరిగే ప్రార్ధనలకు తప్పక హాజరయ్యేది. అక్కడ కూడిన వారితో పౌలు మాటలాడుచుండగా ఆమె కూడ వినుచుండెను. ఆమె పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను. గనుక ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 16:13-15).

**ముగింపు:**

దేవుని రాజ్యములో ప్రవేశించాలంటే ఒకడు నీటిమూలము గాను ఆత్మ మూలముగను జన్మించాలి. అతడు ఆత్మ ద్వారా ఇయ్యబడిన వాక్యమును విని విధేయత చూపితే ఆ క్రొత్త జన్మ సాధ్యమగును. ఆత్మ వాక్యమే రాజ్యము యొక్క విత్తనము. ఆత్మీయజీవము కూడ దేవుని వాక్యములోనే లభిస్తాది. ఒక పాపి రక్షింపబడాలంటే యేమిచేయాలో పరిశుద్ధాత్ముడు నేరుగా ఎన్నడు అతనికి బయలు పరచలేదు. సరిగదా అవర్తమానమును ఎల్లవేళలా మానవుని ద్వారానే బయలు పరచెను. ఆయన పేతురు, పౌలు, ఫిలిప్పులాంటి మానవులనే వినియోగించెను. నేడు కూడ రక్షణ సువార్త మానవుల ద్వారా నే ప్రకటింపబడవలెను.

- గేరే హేంప్టన్

# ఏ అధికారము చొప్పున ?

(By what Authority)

యెరూషలేములో హేరోదు దేవాలయము నుండి యేసు క్రయ విక్రయములు చేయ వారిని అప్పుడే పారద్రోలారు. ప్రధాన యాజకులు ఆయన యొద్దకు వచ్చి "నీవు ఏ అధికారము వలన ఈ కార్యములు చేయుచున్నావు? వీటిని చేయుటకు ఈ యధికారము నీకెవడిచ్చెనని అడిగిరి" (మార్కు 11:28).

యిది నిజంగా వేయతగిన ప్రశ్నయే. అధికారము వలన జీవనము కొనసాగింపబడును. మన జీవితంలో ప్రతి అడుగులోను అధికారము నెదుర్కొందుము.

ఒకమాట. ఒక మనుష్యుని నుండియే అధికారముఉద్భవించిన యెడల ఆ మనుష్యుని నైతిక, ఆత్మీయ అధికారము యదార్థమైనదని మనం ఎట్లు ఎరుగుదుము? నాయభిప్రాయము కంటె వేరొకని అభిప్రాయము ఎందుకు చెల్లాలి? గనుక పొరబాట్లు చేయు మనిషికి పొరబాట్లు చేయని దేవుని నుండి నిర్ణయించబడిన స్థాయి అవసరం.

అట్టిస్థాయివున్నది. బైబిలు యిట్లు చెప్పుచున్నది: "ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మ కేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకేగాని మరి ఎవనికి తెలియవు ..... మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ... ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చి యే మేము బోధించుచున్నాము" (1కొరి 2:11-13). దైవావేశ లేఖకులచే దేవుని యొక్క మనస్సు మనకు తెలియజేయబడెనని ఈ లేఖన భాగము చెప్పుచున్నది. ఈ ప్రాముఖ్య సత్యాన్ని బోధించే ఈ లేఖనములను చూడుము. 2 తిమోతి 3:15-17; రోమా 10:17; ఎఫెసీ 3:3-4. వాటిని చదువుము. మనం అనుసరింప దగిన స్థాయి అక్కడ వున్నది.

"నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు, నేను చెప్పిన మాటయే అంత్యదిన మందు వానికి తీర్పుతీర్చును" (యోహాను 12:48) అని యేసు చెప్పెను. నీవు చేయు సంగతులు దేవుని అధికారము బడిసినవా?

- రాడ్ కైల్

# సంక్షిప్త వార్తలు

2009 డిశంబరు 1 నుండి 4 వరకు సత్యవాణి ఆవరణలో జరిగే లెక్చరర్‌షిప్ కొరకు అన్ని ఏర్పాట్లు సిద్ధము చేయబడుచున్నాయి. మంచి వసతి, భోజన సదుపాయములు కల్పించబడుచున్నాయి. సత్యవాక్కు చదువరులు వచ్చి ఆత్మీయముగా మేలు పొందాలని మా కాంక్ష.

2009 అక్టోబరు 21వ తేదీ బుధవారం రామచంద్రపురం కుమ్మర వీధిలోయున్న క్రీస్తు సంఘము తమ ఆలయము నిర్మించబడిన 8వ వార్షికోత్సవమును ఘనముగా జరిపించుకొనిరి. గత 7 సంవత్సరములుగా ఆస్థానిక సంఘము సంఖ్యలోను, ఆత్మీయముగాను సోదరులు ఎన్. ప్రసాద్ గారి నాయకత్వమున గొప్ప అభివృద్ధి సాధించిరి. ఆ సందర్భములో జాషువా గూటం గారు మంచి వాక్య పరిచర్య చేసిని. స్థానిక సంఘమును ఆత్మీయముగా ప్రోత్సాహించిరి.

2009 అక్టోబరు 20వ తేదీ మంగళవారం జెడ్. రాగంపేట గ్రామములో క్రీస్తుసంఘఆలయమునకు జాషువా గారు పునాది రాడువేసి పనిప్రారంభించిరి. అక్కడ మల్లవరపు జోసఫ్ గారు వైద్యము చేసికొనుచూ దేవుని సేవ కూడ చేయుచున్నారు.

2009 అక్టోబరు 23వ తేదీ శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా కొమ్మర గ్రామములో చక్కగా నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును జాషువాగారు రిబ్బను కత్తిరించి ప్రతిష్ఠచేసిరి. మంచివాక్య పరిచర్య చేసిరి . అక్కడ పనిచేయుచున్న వై. ప్రభుదాస్ గారిని, సంఘస్థులను జాషువాగారు ఎంతగానో అభినందించిరి. వై. ప్రభుదాసు గారు గట్టి పనిచేయుచు ప్రభువు కొరకు మంచిఫలితములు సాధించుచున్నారు.

# ప్రకటన గ్రంథము
# ఉపదేశ మాలిక
# ఇప్పుడు లభించుచున్నది.

200 పేజీలతో అందమైన కవర్‌తో ముద్రించబడి యున్నది.

ఒక్కొక్క కాపీ 50/- రూ॥లు మాత్రమే

పోస్టేజీ 10/- రూ॥లు

ప్రకటన గ్రంథ ఉపదేశమాలిక వలయు వారు దిగువ చిరునామాకు **M.O.** పంపి దానిని పొందవచ్చును.

*Satya Vani*

7-9-35, Sambamurty Street,
Kakinada - 533 004. Ph : 0884 - 2363722

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2009-2011

To

From:

**SATYA VAKKU**
**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004